# SSC Previous Papers - 2008

## Telugu Paper - I

**Time : 2½ Hours ]** **PARTS - A & B** **[ Max. Marks :**

***Instructions :***

1. Answer the questions under **PART - A** on a separate answer book.
2. Write the answers to the questions under **PART - B** on the question paper itself.

**Time : 2 Hrs. ]** **PART - A** **[ Marks :**

**I.** ఈ క్రింది పద్యాలలో <u>ఒకదానికి</u> ప్రతిపదార్థం వ్రాయండి. **4**

1. ఇది కల్పాంతమొ యిమ్మహోగ్రసలిలం బేకార్ణవాకారమై
పొదలం జూచెనొ యింతలోన జగముల్ పోఁ జేసెనో ధాత యె
య్యది దిక్కెక్కడ సొత్తు మెవ్విధమునం బ్రాణంబు రక్షించుకో
లొదవున్ దైవమ యంచు గోపనివహం బుద్వేగ మొందె న్మదిన్!

2. బలయుతుఁడైన వేళ నిజ బంధుఁడు తోడ్పడుఁగాని యాతఁడే
బలము తొలంగెనేని తన పాలిటి శత్రువదెట్లు పూర్ణుడై
జ్వలనుడు కానఁ గాల్చుఁతతీ సఖ్యముఁ జూపును వాయుదేవుఁ డా
బలియుఁడు సూక్ష్మదీపమగు పట్టున నార్పదె గాలి భాస్కరా!

**II.** ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> భావాన్ని వ్రాయండి. **2**

3. నలుగురు నాలుగు వేద
మ్ముల మంత్రము లొప్ప బ్రహ్మ ముఖముల వోలెన్
వెలయంగ సంస్తుతించుచు
నలఘులు మా కభయ మభయ మని రయ్యనలుల్

4. ఎక్కడి యరుణాస్పదపుర
మెక్కడి తుహినాద్రి? క్రొవ్వి యే రాదుగునే?
యక్కట! మును సనుదెంచిన
దిక్కిది యని యెఱుగ, వెడలు తెరవెయ్యది యో?

**III.** ఎ. ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> అర్థ సందర్భాలు వ్రాయండి.

5. ఆచోట వర్షింపు మమర జన్మము నీది.
6. సంగరము సేయుదు త్రోయుదు మాతృదుఃఖముల్.

బి. ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> అర్థ సందర్భాలు వ్రాయండి.

7. ఆయన సత్యకాలంవాడు పరమసాత్వికుడు.
8. అతనికి ఈ ప్రేమను నమ్మాలో నమ్మరాదో తెలీలేదు.

**IV.** ఈ క్రింది వానిలో <u>ఒక</u> పద్యాన్ని పాదభంగం కాకుం
పూరించండి.

9. ఇరులు నిశాసతీ ............ హరినీల కాంతులఁ
10. ఆకాశంబున నుండి ......... వివేక భ్రష్ట సంపాతము

**V.** ఈ క్రింది వానిలో <u>రెండింటికి</u> పది వాక్యాలకు మించకుం
సమాధానాలు వ్రాయండి. **2 × 4 = 8**

11. జరిత మాతృహృదయాన్ని వివరించండి.
12. "ఇట్లు పారవైచితె మిన్నులు పడ్డచోట" అని ప్రవరుడ
ఎందుకు చింతించాడు?
13. మహాత్ముడు జాతికిచ్చిన సందేశం వ్రాయండి.

**VI.** ఈ క్రింది ప్రశ్నలలో <u>రెండింటికి</u> పది వాక్యాలకు మించక
సమాధానాలు వ్రాయండి. **2 × 4 = 8**

14. అంబేద్కర్ జీవిత నిర్మాత లెవరు?
15. మన సంస్కృతి మీద పాశ్చాత్య ప్రభావం ఎలా ఉంది?
16. లక్ష్మీబాయి శారదానికేతన్‌లో చేరిన విధానాన్ని
వివరించండి.

**VII.** ఈ క్రింది ప్రక్రియలలో <u>ఒకదానిని</u> గురించి తెల్పండి. **2**

17. ఇతిహాసం
18. కథానిక

indiavidya.com

Time : ½ Hour ] **PART - B** [Max. Marks : 20

**I.** ఈ క్రింది పద్య పాఠ్యాంశ రచయితలలో <u>ఒకరిని</u> గురించి రెండు వాక్యాలలో వ్రాయండి. 1

1. జడివాన
2. లామని

**II.** ఈ క్రింది గద్య పాఠ్యాంశ రచయితలలో <u>ఒకరిని</u> గురించి తెల్పండి. 1

3. బొండు మల్లెలు
4. వదరుబోతు

**III.** ఈ క్రింది పద్య పాఠ్యాంశాలలో <u>ఒకదానికి</u> నేపథ్యం తెల్పండి. 1

5. ఓరుగల్లు
6. మాతృహృదయం

**IV.** ఈ క్రింది గద్య పాఠ్యాంశాలలో <u>ఒకదానికి</u> నేపథ్యం తెల్పండి. 1

7. రిప్‌వాన్ వింకిల్
8. చేనేత దృక్పథం

**V.** ఈ క్రింది పాత్రలలో <u>ఒకదాని</u> స్వభావం తెలుపండి. 1

9. జరితారి
10. సంగం సీతారామయ్య

**VI.** ఈ క్రింది వానిలో ఒకదానికి పర్యాయపదాలను వ్రాయండి. 1

11. తక్కిడి
12. హవ్యవాహనుడు

**VII.** ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> వ్యుత్పత్త్యర్థం వ్రాయండి. 1

13. పుత్రుడు
14. శీతశైలము

**VIII.** ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> అర్థం వ్రాయండి. 1

15. నిస్వనము 16. రుద్రాణి

**IX.** ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> నానార్థాలు వ్రాయండి. 1

17. పృథివి 18. లావు

**X.** ఈ క్రింది వానిలో <u>ఒక</u> విగ్రహవాక్యాన్ని సమాసంగా కూర్చండి. 1

19. జయమనెడి శ్రీ
20. సముద్రం యొక్క తీరం

**XI.** ఈ క్రింది వానిలో <u>ఒక</u> సమాసానికి ఉదాహరణ వ్రాయండి. 1

21. ద్విగు సమాసం
22. బహువ్రీహి సమాసం

**XII.** ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> సంధి విడదీసి వ్రాయండి. 1

23. జవరాలు
24. పుట్టినిల్లు

**XIII.** ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> సంధికార్యం వ్రాయండి. 1

25. సూర్యోదయం
26. స్వప్నపు సెజ్జ

**XIV.** ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> వికృతి రూపం వ్రాయండి. 1

27. శ్రీ
28. చరిత్ర (దీనికి వికృతి పదం లేదు)

**XV.** ఈ క్రింది వానిలో <u>ఒకదానికి</u> ప్రకృతి రూపం వ్రాయండి. 1

29. గొడ్డలి
30. కన్నె

**XVI.** ఈ క్రింది పద్యపాదానికి లఘు గురువులు గుర్తించి గణ విభజన చేయండి. 1

31. తలమే బ్రహ్మకునైన నీ నగ మహత్త్వంబెన్న నేనియ్యెడన్ ...............................

**XVII.** ఈ క్రింది వానిలో <u>ఒక</u> పద్యానికి లక్షణం వ్రాయండి. 2

32. చంపకమాల
33. తేటగీతి

**XVIII.** ఈ క్రింది పద్యపాదాలలో గల అలంకారాన్ని గుర్తించండి. 1

34. ఇరులై కురులయి ఝరులయి పరుగులెత్తి

.............................................

**XIX.** ఈ క్రింది వానిలో <u>ఒక</u> అలంకారానికి లక్షణం వ్రాయండి. 1

35. రూపకాలంకారం
36. శ్లేషాలంకారం

indiavidya.com